# పోలికలు

మనిషిని పోలిన మనిషి వుండటం చూస్తూనేవుంటాము అలాగే మన స్తత్త్వం, అలవాట్లలోగూడా పోలికలు గుర్తించ వచ్చు సారస్వతంలో మనకు పరిచితులు కనిపిస్తారు, ప్రాచీన కాలం నించీ యివివ్యాప్తిలో వున్నాయని చెప్పచ్చు, భరతుని భరతుని గనుగొని శ్రీరాముడని భ్రాంతిచెంది నానేచెలియా! అని ఒకామెపాడితే, పల్లవోష్ఠి అధిరాగ్రిణి యితడుగాదుసుమ్మా! అని చెపుతూ రెండో ఆమె అరదము యిరుసున ద్రేవిడి నడిపిన ఆమెకొమారుండే! అంటుంది. ఇరుసున ద్రేవిడినడిపి రథాన్ని కూలిపోకుండా జాగర్తపడినామె కైక. దేవదానవ యుద్ధానికి. దేవతాల పక్షం సహాయంగా దశరథుడు వెళ్తుంటే, కైకతానూ వస్తానని భర్తతో వెళ్లింది. ఇరుసుపూడి పోవటం చూసింది. రథచక్రం వూడిపోకుండా తన వేలు యిరుసుగా వుంచిందిట. వింతగదూ కైకకొడుకే భరతుడు, రాముని తరువాతి వాడు. పోలికలేకగా స్వభావం గూడా దగ్గరే. రామ రాజ్యము అని పేరు తెచ్చాడు, ధర్మం తప్పకుండా పాలన చేశాడు. అది రామరాజ్యమే భరతరాజ్యం కాదని నిరూపించాడు.

హనుమగూడా అదే భ్రమలో వడ్డాడు, సంజీవి పర్వతం ద్రోణపర్వతం మీద వుంచేసి వస్తుంటే భరతుడు కంటబడ్డాడుట ఇదేమిటి రాముడు అందర్నీవదిలి ఒంటిగా వెళ్ళిపోయాడు! అనుకున్నాడు. భరతునివేషంగూడా రాముని పోలివున్నదిమరి

రెండు మహానగరాలు అనే నవలలో సిడ్నీకార్టన్ అనే లాయరుకీ, యెవర్‌మాండీ అనే ఫ్రెంచ్‌యువకునికీ చాలాపోలి

కలుగమనించింది మేడేమ్ డిఫార్జ్. డ్రింక్‌కోసం వచ్చేవాడు కార్టన్ సోమచ్ రిజెంబ్లెన్స్! అని ఆశ్చర్యపోయింది.

నాకు ఒకే పోలికలుగల మనుషులు కంటబడటం ఆశ్చర్యం కలిగించదుగానీ, స్వభావంలో పోలికలుచూడగానే వింతకలుతుంది నైజంగూడా వారసత్వంగా వస్తుందేమో. నా మేనమామ జీనియస్, కాని యేంలాభం పిన్నవయసులో మాస్టర్ డిగ్రీతెచ్చుకుని, ఢిల్లీవెళ్లి పెద్దజాబ్‌లోచేరి అధికారి మెప్పుపొందాడు. యేదో అవమానం భరించలేక, అంతపెద ఉద్యోగానికి తిలలూ నీళ్లూ వదిలి స్వంతవూరు వచ్చేశాడు పెట్టె బేడాతో. అంతావిచారించారు. అందరికంటె పెద్దమామయ్య కొడుకూ జీనియస్సే పరీక్షలు టకటకాపాసై, టెక్నికల్ పరీక్షలు పాస్తే, యిరవై రెండోయేట ముంబాయిలో పెద్దఉద్యోగంలో జాయినైనాడు. మెప్పుపొందాడు నిజాయితీచూపాడు తెలివితేటలూ ప్రదర్శించాడు కాని యేంలాభం? ఇల్లు దొరక లేదుట మంచిఫ్రెండ్సు యేర్పడలేదు స్వేచ్ఛగాస్త్రీలు చన వులా అతనిహోడల్‌రూమ్‌కి వచ్చేవారుట ఖర్చుచేయించే వారుట అసహ్యంపుట్టి రిజైన్ చేసి వచ్చేశాడు వాడిని చూసి చదువుగాని ఉద్యోగము గాని అబ్బని నేను, చాలాసేపు వంట రిగా కూచుని యేడిచాను.

పిలాసఫర్స్ అంటారు, సత్ప్రవర్తనా, చదువునందా సక్తీ, నిలకడగలిగిన స్వభావం, నిలదొక్కుకోగలగటం ధర్మ మందాసక్తీ అలవరుచుకోటం నీకోసంగాదు. ముందు తరాల వారి కోసం.

స్థిరమైన నడవడి జనులకందరకువలయు. అన్నాడు శ్రీరాముడు.

కొత్తగా ఒక మనిషి తారస పడ్డాడు తానే దోస్తీ మొదలెట్టి చనవుగూడా యిచ్చాడు మనిషి రంగు, నవ్వు మొహం పెద్ద ఉద్యోగమూ చూసి బంగారమంటి మనిషి అనుకున్నాను. ఓసారి వాళ్లింటికి వెంటబెట్టుకెళ్లాడు ఇంట్లోయెవరూలేరు పెళ్లికెళ్లారుట లోపలికెళ్ళి టీ చేస్తున్నట్టున్నాడు హాలులో షెల్ఫులో పుస్తకాలన్నీ గజిబిజిగా అడ్డదిడ్డంగా చూశాను. సర్దిపెట్టాలనిపించ షెల్ఫుదగ్గరనిలబడి సర్దుతుంటే, ఉత్తరాలకవర్లు ఖాళీవి కిందబడ్డాయి అడ్రస్ చదివాను ఇంటిపేరు తెలిసిందికాని మనిషి పేరు కొత్తగా తోచింది కిషోర్ ఆయింటి పేరుగలవారు బాగా తెలుసు వారికి మంచి పేరులేదు వారిలో చాలామంది నలుపే ఒకటీ అరా కాస్త రంగున్నవారున్నారు ఈ కిషోర్ వారిలో తపబుట్టాడేమో అనుకున్నాను అదే భ్రమ,

క్రమమంగా దోస్తీపెద్దదైంది సాయంకాలపు చెట్ల నీడలాగా పొడుగైంది, జీవితపోరాటంలో భాగస్వాములమైనాము, అదే చెరుపుచేసింది యెవరిదోవనవారు పోరాటం సలిపితే బావుండెది.

భాగస్వాములమయాకే కిషోర్ అసలు రంగులో కనిపించసాగాడు రంగులూ మార్చగలడు ఒక్కొక్కరంగే చూసి ఆశ్చర్యాంబుధిలో బలమైన కెరటాలకు పడిపోకండా నిలదొకులికోటమే కష్టమైంది యేంచేస్తాం సాగరాన్ని యీదాల్సిందే, సంగ్రామంలో వెన్ను చూపిస్తే నవ్వరా అసలు బిడ్డభూమి మీద పడగానే యేడిచేదందుకే

పాంచభౌతికమైన భవనంబు దేహంబు, పురుషుండు దానిలో పూర్వకర్మవశమున వర్తించు దీపించు, దరి అయిన నొకవేళ తలగిపోవు అని ఇతిహాసంలో చెప్పాడు మహర్షి

నన్నీ వంసార సాగరంలో యెందుకు వడవేశావురా భగవంతుడా! అనియేడుస్తాడుట యేడవకపోతే మంత్రసాని బిడ్డ బుగ్గమీదచిటికవేసి, యేడిపిస్తుందట,

శ్రీమహావిష్ణువు మొదట చిన్నబిడ్డలాగానే మఱ్ఱాకు మీద వడుకుని సాగరంమీద తేలి ఆడుతూవున్నాడుట అలాగేమనమూ వంసారసాగరం మీద తేలియాడాల్సిందే

కిషోర్ స్వభావం చూస్తుంటే యీ యస్నెక్కడో చూసినట్టున్నానే అనుకున్నాను త్వరగా గుర్తురాలేదు గానీ మొత్తానికి గుర్తు వచ్చించి.

మొదటి అలవాటు యింటిపట్టున వుండలేక పోవటం. నా జన్మకారకురాలలాగే యింట్లో వుండేదిగాదు. చిన్నపిల్లలం మేమే ఆడుకుంటూ చేతనైననట్లు అన్నం వండి బువ్వాలాట ఆడేవాళ్లం వంకాయకాల్చితొక్కతీసి ఉప్పుకారం కలిపితే అది పచ్చడి బెండకాయలు కాల్చి, నల్లబడకుండా తీసి పళ్లెంలో వుంచితే అదికూర ఉప్పుఅక్కర్లా దోసవండు తరిగి గుజ్జులో ఉప్పుకలిపితే అదివప్పు వాటిని అన్నంలోకలిపి తిని ఆకక తీర్చుకునే వాళ్లం వళ్లురాని తమ్ముడు పాకుతూవస్తే, డబ్బాపాలు గోరువెచ్చని నీళ్లలోకలిపి, గొల్లభామ మార్కుడబ్బా మూతతీసివుండేది వంచదార అక్కర్లేదు, తాగించెవాళ్లం,

ఉద్యోగం అనేది హాబీలాగా చూస్తాడు కిషోర్, వ్యాపారం మీదా శ్రద్ధలేదు. కాజువల్‌నీవు వాడు కోటంలో పున్నై తెలివి తేటలు ఉళ్లమీదతిరిగి అందర్నీ చూసి రైలు పెట్టిహాండిల్ పట్టుకులి నవ్వుతూ. వంతెనమీదుగా రైలుపోతుంటే వినోదం కలుగుతుంది.

రెండోపోలిక కుటుంబాలలోని లోసుగులూ వారి తెలివి తక్కువ, గృహకల్లోలం, కలహం వినివచ్చి వాటినింకోరితో ముచ్చటిస్తూ నవ్వటం గేలిచేయటం కొంతమంది గుంభనగా వుండటం చేతకాక యితరులతో చెప్తూవుంటారు. కిషోర్ చెవులు దోరపెట్టి వింటాడు.

నా తల్లిగారు. మా నాయనగారు అంటూ మొదలెట్టి తనపుట్టింటి వైభవం, స్టేటస్ పదే పదేవాక్కటింస్తుంది. ఇక్కడ కిషోర్, "మాఅమ్మ"! అంటూ వాళ్ళను గుణగణాలు తలుచు తన్మయుడౌతాడు,

చాలా పోలికలు. రంగులు చూసి వింతగలిగి పరిశోధన చేశాను. సోమచ్‌రిజెంబైన్స్! చిత్రం మేమిద్దరమూ దాయాదుల మనితేలింది. నాలుగు తరాల క్రితం భూమికోరాటంలో తెగ తెంపులుచేసుకు మాతల్లిగారి పుట్టింటివారూ, కిషోర్ పుట్టింటి వారూ విడిపోయారు ఇద్దరికీబంధువు లెవరయా అంటే న్యాయ వాదులు, పిట్టపోరూ పిట్టపోరూపిల్లి తీర్చిందని లాయర్లు లబ్ధిపొందారు కిషోర్ మా అమ్మకు మేనల్లు డౌతాడు తేలిపో లేదూ మేనత్తపోలిక కొట్టొచ్చినట్టు కనపడుతున్నది, కారణం తేల్చా ననుకుని గర్వంకలిగికది,

తల్లిని భరిస్తూ ప్రేమించుకోటం సాధన చేశాగదూ కిషోర్ని తేలిగ్గా భరించగలిగాను.

దేవుడు నన్ను మెచ్చాడు. నాకొడుకు పెద్దవాడై ఉద్యోగస్తుడయేప్పటికి లావణ్యకారం కూతురయే మనిషినా యింటికి వచ్చింది.

మెల్లిగా ఆకొత్తకూతురుతో కాలక్షేపం చేస్తుండగా. చిత్రం! మళ్లా చిత్తవృత్తిని పోలిన చిత్తవృత్తి కనిపించింది. సోమచ్ రిజెంబ్లెన్స్! అక్కడెక్కడో ఖండాంతరంలో బ్రిటిష్ కాలనీలో పుట్టి పెరిగినామెకి కిషోర్‌కి పోలికలెట్లా వచ్చాయో అనుకుని, మళ్లా పరిశోధించాను లావణ్యకారం కూతురైనచ్చి నామెది భారతదేశమేనుట అయిదుతరాలవెనుక భారత్ నించి ఉద్యోగరీత్యా అకాంటెంట్‌గా వెళ్లారుట, అక్కడ బాగున్నాదని బిజినెస్ పెట్టుకున్నారు. బాగాలాభించిందట బిజినెస్సు. అందు కని భారతనారీరక్తం భారతీయుడిని ఆకర్షించింది. రక్తాని క్కూడా భూమికిరాగే ఆకర్షణశక్తి వున్నదట ఉద్యోగరీత్యానే వెళ్లాడుమా అబ్బాయి గూడాను,

కిషోర్ అలవాట్లు అన్నీ పేర్కొనలేదు. ఈ లావణ్యకారం కూతురైన ఆమె అలవాట్లూ మాటతీరూ దుస్తులేసుకునే పద్ధతీ చెపితే కిషోర్ చెప్పినట్టే,

అన్నట్టు చెప్పటం మరిచాను యిప్పుడు ముగ్గురికి సోమచ్ రిజెంబ్లెన్స్ కనిపిలచింది. తల్లీ ముగుము లాకూతు రూనూ.

మొదటి నోటీస్ చేసికనుగొన్నది, అడక్కుండానే పుంఖాను పుంఖంగా సలహాలు పుచితంగా మొహానపారేయటం. రెండోది వంటి నిండా గుడ్డలు ధరించలేరు, తల్లిగారేమో ధర్మ్ర విహీన కనకబ్లౌజువాడదు. కిషోర్ ప్రిమిటిక మాన్‌లాగా అడ్డగుడ్డ కట్టి చొక్కాలేకుండా అందరికి ఫ్రీగా దర్శనమిస్తాడు, తనపంటి రంగూ ఛెస్టూ గమనించాలనేమో లాకూతురు పెట్టీకోట్‌తో యిల్లంతా గెంతుతుంది బిడియంలేకుండా. కిషోర్‌కీ లాకూతురుకీ ముఖ్యమైన పోలిక నిమిషానికి పదిసార్లుతల్లిని తలుచుకోటం. యె తచక్కని చుక్కో యెంతసమర్థురాలో, యెంత కల్చరున్నదో చెబుతూ ఔదార్యం, తెగువాగూడా పున్నాయని గొంతు వాల్యూమ్ పెద్దఁజేసి చెపుతారు. యెదురుగా వినేవారున్నారో లేదో అని గూడా గమనించరేమోనని అనుకుంటాను.

తరువాతి పోలిక అన్నిటికీ అబ్జక్షన్ చెప్పటం అంటే నెగెటివిజం. తను చెప్పేదేచేయాలి. మనుషుల్ని కండక్ట్‌చేస్తారు,

తల్లిగారేమో ఉన్మాదించగానే. బి.పి. హెచ్చగానే అశ్లీలపదాలు వాడుతూ ముద్రలుగూడా పట్టుతుంది కిషోరేమో అహహ అనినవ్వుతూ, వళ్లంతాకదిలించుకుంటూ అసభ్యకరమైన ప్రసంగం చేయటమేగాక, కోణారులో కొన్న బూతుబొమ్మలు డ్రాయింగ్ రూమ్‌లో కనపడేచోట బల్లమీదుంచుతాడు, లాకూతురు దిగంబరకవిత్వంలాగా, బట్టలులేనిచిత్రాలూ. మర్మస్థానాలు చూపే పటాలు గోడకు వేలాడదీస్తుంది ఊమఖినవ్వుతూ తర్జనితో చూపుతుంది సోమచ్‌రిజెంబ్లెన్స్ చిత్తవృత్తిలో

అర్థంలేని నవ్వు, కపటపునవ్వు, స్వంతడబ్బావా యిస్తారు తప్పితే యెదుటివారి డబ్బావినాలని వుండదు పిల్లలూ పనివారూ తమ కేలోబడి వుండాలి, తామే బాగా పెంచుతామని అభిప్రాయంతామే బాగా పనివారిమీద అజమాయిషీచేయగల మని నమ్మిక అందరూ తమగుప్పిట్లోవుండాలి అలాకనిపిస్తాయి అలవాట్లు సోమచ్ రిజెమ్ బ్లెస్ప

-)(-)(-